మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





శ్రీశైలం నుంచి విడుదలవుతున్న వరద

# శ్రీశైలానికి భారీ వరద

- 8గేట్లు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల
- జూరాల 2,01,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 18గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి సుంకేసుల, జూరాల డ్యాంల నుంచి భారీగా వరద వచ్చి చేరుతున్నది. దీంతో శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తున్నది. దీంతో ప్రాజెక్టు 8గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 25,691క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1,58,624క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 69,138క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం నుంచి 2,53,453 క్యూసె క్కులు దిగువకు విడుదలవుతున్నాయి. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 882.90అడుగులకు చేరగా, 215. 8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 203.4290టీఎంసీలకు చేరిం ది. పవర్ ఉత్పత్తి కోసం 66,079క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతు న్నది. శ్రీశైలా నికి కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి నిరంత రంగా నీటివిడుదల – మిగతా4లో..

## ఇందిరమ్మ సంబరాల కార్యక్రమంలో వివాదం

**గద్వాల టౌన్ ,జూలై 31, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో జరిగిన ఇంద్రమ్మ మహిళా శక్తి ఇందిరమ్మ సంబరాల కార్యక్రమంలో స్వల్ప వివాదం చోటు చేసుకుంది. ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ లో డబ్బులు తీసుకుని పర్మిషన్ ఇచ్చారంటూ మంత్రి శ్రీహరి సమక్షంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కాంగ్రెస్ నాయకులతో వాగ్వివాదం చేశారు. మంత్రి జోక్యం చేసుకుని వివాదాన్ని సద్దుమణిగించారు. ఎటువంటి తప్పులు జరిగినా ఉపేక్షించలేదని మంత్రి హామీ ఇవ్వడంతో కార్యక్రమం యధావిధిగా కొనసాగింది.



సభలో వాగ్వివాదం చేస్తున్న ఎమ్మెల్యే విజేయుడు

### మహిళలను కోటీశ్వరులను చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

**గద్వాల టౌన్,జూలై 31, ప్రభాతవార్త:**కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తున్నదని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నందు ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి పాల్గొని,జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తే, ఇప్పుడు మూడు నెలలకు ఇస్తున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వం 2600 మహిళా సంఘాలకు వడ్డీ లేని రూ.3.15 కోట్ల రుణాలను అందించిందని వెల్లడించారు. తాము నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను రూ.175 కోట్లతో పార్టీలకతీతంగా, అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు. గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులు, 1000 బస్సులకు యజమానులుగా చేసి మహిళలను నెలకు 59 వేల రూపాయల ఆదాయం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాల కోసం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ. మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం బలమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు,



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

యూనిఫామ్ తయారీ, వడ్ల కొనుగోలు కేంద్రాల వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రూ.3 కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు,మహిళలకు బస్సుల సౌకర్యం కల్పించి ఆదాయం కల్పించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా అందిస్తు న్నఉచిత సన్న బియ్యాన్ని బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గంలోని 2041 మహిళా సంఘాల సభ్యులకు 30.58 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, 2600 సంఘాలకు 3.15 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. మృతి చెందిన 23 మంది మహిళా సంఘాల



లబ్ధిదారులకు రేషన్ కార్డును పంపిణీ చేస్తున్న కలెక్టర్, మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే విజేయుడు

సభ్యుల కుటుంబాలకు 13.89 లక్షల బీమా చెక్కులను, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఉత్తర్వులను అందజేశారు. తదనంతరం జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్రెలకు నీలినాలుక వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మహిళలు



పీహెచ్‌సీలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేందిరబోయి

## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- మిడ్జిల్ మండలంలో పర్యటన
- కె.జి.బి.వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం,

తహశీల్దార్ కార్యాలయం,పి.హెచ్.సిలను తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మిడ్జిల్, జూలై31,ప్రభాతవార్త :** మిడ్జిల్ మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం విస్తృతంగా పర్యటించారు.మండలం లో కె.జి.బి. వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, తహశీల్దార్ కార్యాలయం ,పి.హెచ్.సి ల ను కలెక్టర్ తనిఖీ చేశారు. మిడ్జిల్ గ్రామంలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని,గ్రామంలో ఓపెన్ ప్లాట్ లలో చెత్త,డ్రైన్ లు పరిశుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్థులకు పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన కలిగించాలని సూచించారు. కె.జి.బి.వి.తనిఖీ చేసిన కలెక్టర్డ్రైనేజీ పైపులైన్,అదనపు తరగతి గదులకు ప్రతిపాదనలు సమర్పించాలి కె.జి.బి.వి సందర్శించారు. కె.జి.బి.వి.లో డ్రెయినేజి నీరు పోయేందుకు వీలు లేక అక్కడే నిలిచి ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. వ్యర్థపు నీరు గ్రామ నక్షా బాట సర్వే ద్వారా గుర్తించి పైపు లైను వేయుటకు ప్రతిపాదనలు రూపొందించి పంపాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.కె.జి.బి.వి కాంపౌండ్‌లో లైటింగ్ ఏర్పాటు చేయమని ఆదేశించినప్పటికి ఎందుకు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడ్జిల్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 11ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు పూర్తి అయినట్లు వివరించారు. బేస్మెంట్ వరకు పూర్తి అయిన 9 ఇండ్లకు బిల్లులు రాగా, 21 ఇండ్లుమార్కింగ్ చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేపట్టిన నాణ్యత గురించి హౌసింగ్ పిడి భాస్కర్‌ను అడిగి – మిగతా4లో..



లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్

### దేశానికే ఆదర్శం

# తెలంగాణ రాష్ట్రం

- రేషన్ కార్డు లబ్ధిదారుల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:** ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం గోపాల్పేట్ మండలం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు.గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలా నిర్వహించడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో ఇప్పటికే 37 వేల 962 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర – మిగతా4లో..

### మోతీ ఘనపూర్‌లో..

## ఆగిన వరి నాట్లు

కరెంటు కష్టాలు తీర్చండి సారు..! రైతుల ఆవేదన



నాట్లు వేయడానికి తయారు చేసిన మడులలో వర్షపు నీరు

**బాలానగర్, జూలై 31 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని మోతి ఘనపూర్ గ్రామ సమీపంలో గల పాత ట్రాన్స్ఫార్మర్‌కు అధిక భారం పడడంతో, నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం ఏడాది క్రితం రైతులు డీడీలు కట్టారు. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను కలిశారు అయినా స్పందించకపోవడంతో 15 రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని కలిసి తమ విద్యుత్ – మిగతా4లో..

## రేషన్ కార్డులు ఇవ్వడంతో పేదల కల నెరవేరింది

**ఉప్పునుంతల, జూలై 31 ప్రభాతవార్త :** గ్రామంలోని అర్హత కలిగిన ప్రతి పేదవారికి రేషన్ కార్డు లు అంద జేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరిగిన రెషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మండలానికి 456 మందికి రేషన్ కార్డులు మంజూరు కాగా,1136 మంది రేషన్ కార్డులలో అదనంగా కుటుంబ సభ్యులను చేర్పించడం జరిగిందనీ రెవెన్యూ అధికారులు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కల నెరవేరిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాలలో పేద ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, వారి కల రాష్ట్ర ముఖ్యమంత్రి, నల్లమల్ల ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి నెరవేర్చడంలో సఫలీకృతమయ్యారని అన్నారు.



రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఇచ్చిన గ్యారెంటీ లలో విడుతల వారీగా అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని గత పాలకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. స్థానిక నాయకుల సహకారంతో గ్రామాల్లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపు కు సోపానాలని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు అండగా ఉండాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం తహశీల్దార్ ప్రమీల అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యేడాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో టీషార్ట్ సిఈఓ బోధన పల్లి వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ ప్రమీల, ఉప తహసీల్దార్ పరుష్ నాయక్‌తో –మిగతా4లో..



పాఠశాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

### విద్యా వ్యవస్థని

# బలోపేతం చేస్తాం

నూతన పాఠశాల ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్ జూలై 31 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాలను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మారుమూల ప్రాంతాలు ఎక్కడున్నా విద్యా వ్యవస్థని బలోపేతం చేసే విధంగా నూతన పాఠశాలలను ఏర్పాటు చేస్తామని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో ఉన్న బీసీ కాలనీలో కాలనీవాసులకు పాఠశాలలు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పై 317 జీవో బాధితుల మనోవేదనను మానవీయ కోణంలో చూసి, స్థానికత ఆధారంగా బాధితులను వారి సొంత జిల్లాలకు వెంటనే పంపాలని, లేకపోతే వారి స్థానికత పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉందని, దీనికి అనుసంధానంగా కేవలం ఒక్క నారాయణపేట జిల్లాలోనే 250 మందికి పైగా స్థానికేతర ఉపాధ్యాయులు ఇక్కడ పనిచేస్తున్నారని, అందువలన ఇక్కడ నిరుద్యోగ అభ్యర్థులకు సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ సమస్యను ఆ కోణం నుంచి కూడా చూసి, పరిష్కరించాలని డీ టీ ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. మంత్రి సమాధానం ఇస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వంతో మాట్లాడతానని సమాధానమిచ్చారు. బీసీ కాలనీలో 572 గజాల పాఠశాల – మిగతా4లో..

## భూ నిర్వాసితులకు రూ.40లక్షలు పరిహారం అందించాలి

- భూములు కోల్పోతున్న వారికి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలి
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**దామరగిద్ద,జూలై 31 ప్రభాతవార్త:** రైతు లేనిదే రాజ్యం లేదు రైతు ఏడ్చినటువంటి రాజ్యము ఎన్నడూ కూడా బాగుపడదు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాజ్యం బాగుండాలంటే రాష్ట్ర ప్రజలు బాగుండాలి ప్రాజెక్టు బాధితులకు న్యాయం జరిగే వరకు నేను వదిలిపెట్టాను నీళ్ల రానటువంటి పైపుల కోసం ఊరు ముంచడం ఎందుకు రూ. 2900 కోట్ల ప్రాజెక్టు అంచనా ఒకేసారి రూ.4500 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. ప్రాజెక్టు పని ప్రారంభం కాకముందే అడ్వాన్సుగా 600 కోట్లు ఇవ్వడం ఏమిటని ఎమ్మెల్సీ కవిత అన్నారు దామరగిద్ద మండలం కాన్కుర్తి గ్రామ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ



భూ నిర్వాసితులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కవిత

బాధితులతో ఆమె ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు . కొడంగల్‌లో ఉన్న వారు కూడా తమ బిడ్డలేనని వారికి కూడా నీళ్ల రావాలని ఆ ప్రాంత రైతులకు నీళ్ల ఇచ్చేందుకు మధ్యలో ఉన్న రైతులను ఎండబెడతామంటే సరైంది కాదన్నారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో 1,80, 000 ఎకరాలకు నీరు అందేదని అలాంటి ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్కు పేరు వస్తుందన్న ఉద్దేశంతో కేవలం



భూ నిర్వాసిత బాధితురాలిని ఓదారుస్తున్న ఎమ్మెల్సీ కవిత

లక్ష ఎకరాలకు సాగు నీరు వచ్చే ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అన్నారు కెసిఆర్ కాళేశ్వరంలో కూడా భూ బాధితులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 పైగా ప్రాజెక్టులను పూర్తి చేసిందని కేవలం మిగతా పనులను చేస్తే వ్యవసాయ భూములు శ్యామలం అవుతాయి అన్నారు.

నేను పాలమూరు పులిబిడ్డనని చెప్పుకునేటువంటి రేవంత్ రెడ్డి ముందుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం దక్షిణ తెలంగాణకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎంతో అవసరం అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తీసుకునే నిర్ణయాలు శాశ్వతంగా బాధితులకు న్యాయంగా ఉండాలి కానీ రైతులను ఇబ్బంది పరిచేలా ఉండకూడదు అన్నారు. భూముల కోల్పోతున్నటువంటి బాధితులతో మళ్ళీ ఒకసారి ప్రభుత్వం పిలిపించి చర్చలు చేయాలని కోరారు ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు పరిహారంగా 35 లక్షల నుంచి 40 లక్షలు ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే సర్వం కోల్పోయే వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో బాపన్పల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్ భూ నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు అంజలయ్య గౌడ్, నాయకులు వెంకటరెడ్డి, బసిరెడ్డి, జ్ఞానేశ్వర్, అశోక్, కనుకుర్తి భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్, చంద్రశేఖర్, పంకాజ్ భునప్ప, కార్యదర్శి మొగులప్ప, కృష్ణారెడ్డి,రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## మిషన్ భగీరథ నీళ్ల పైపుల లీకేజీని బాగు చేయాలి


పైపుల లీకేజీలను పరిశీలిస్తున్న సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు

**అమరచింత జూలై 31,ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని కొంకనువాని పల్లె గ్రామంలో మిషన్ భగీరథ పైపులు లీకేజీ వల్ల త్రాగునీటి పైపులో కలుషితమైన నీరు వస్తుందని వెంటనే అధికారులు మిషన్ భగీరథ పైప్ లీకేజీలను బాగు చేయాలని సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు అంజి, కుతుబ్ అధికారులను కోరారు. గురువారం అమరచింత మండలంలోని కొంకనివాని పల్లెగ్రామంలో మిషన్‌భగీరథ తాగునీటి పైప్‌లైన్ లీకేజ్‌లను పరిశీలించారు. ప్రజలు కలుషితమైన నీరు తాగి రోగాల బారిన పడుతున్నారని అలాగే ప్రధాన రహదారి పూర్తిగా బురద మాయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అధికారులు ముందు జాగ్రత్తగా పనులను చేపట్టాలని లేనిచో అమరచింత ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ రెడ్డి, శ్రీను, కురుమూర్తి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భరోసా పథకముల దరఖాస్తుల నమోదు

**నారాయణపేట ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కొరకు నేతన్న భరోసా మరియు నేతన్న భద్రత పథకములను ప్రవేశపెట్టడం జరిగినది. నేతన్న పోధుపులో నమోదైన చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులందరూ కూడా నేతన్న భరోసా మరియు నేతన్న భద్రత (భీమా) పథకములలో నమోదు చేసుకోవాలని నేతన్న రూ.18,000/ మరియు అనుబంధ కార్మికులకు రూ.6000/ ప్రభుత్వం ద్వారా మంజూరవుతాయని నారాయణపేట జిల్లా జౌళి శాఖ అధికారి డి. బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులందరూ త్వరగా దరఖాస్తులను కార్యాలయంలో ఈ నెల 5 వరకు సమర్పించగలని గత ఏడాది నమోదైన చేసుకున్నారు ఈ సారి అవసరం లేదన్నారు. పూర్తీ సమాచారం కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం కరపత్రాలు విడుదల

**నారాయణపేట టౌన్, జూలై 31 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట, గీతమల్టి స్పెషలిస్టు ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఆగస్టు 2 నారాయణ పేట జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గురువారం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు గీత మల్టి స్పెషలిస్టు ఆస్పత్రిలో కిడ్నీ శాస్త్ర చికిత్స నిపుణులు, వివేకానంద్ పర్యవేక్షణలో కిడ్ని మూత్ర సంబంధిత వ్యాధిపై ఉచిత చికిత్స తో పాటు మందులు పంపిణి చేయనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్‌లు తెలిపారు. కిడ్నీలో రాళ్లు మూత్రంలో మంట అతిమూత్రం మగ వారిలో సంతాన లేమి సమస్యలు ప్రొస్టేట్, కిడ్ని బ్లాడర్ క్యాన్సర్ చికిత్సలు అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, కార్యదర్శి సాయినాథ్, కోశాధికారి రాధ, సదానంద్ చారి,డా. వై.మల్లికార్జున్, గందె ఉమాకాంత్,భీం చందర్ గౌడ్ ,సురేందర్ చారి,డా. థౌసిఫ్ తదితరులు ఉన్నారు.

## ప్రేమ్ చంద్ జీవితం అందరికీ ఆదర్శం

**నారాయణ పేట, జూలై 31 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి పాఠశాలలో హిందీ జాతీయ కవి ప్రేమ చంద్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరూ ఆదర్శం తీసుకోవాల్సిన గొప్ప వ్యక్తి ప్రేమ చంద్ అని అన్నారు.వీరు బాల్యం నుంచే అనేక బాధలు,కష్టాలు అనుభవించి జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగారు అని తెలిపారు.పాఠశాలలో చదువుకొనే రోజుల్లో తోటి విద్యార్థులకు చదువు చెపుతూ ఉన్నత విద్యను అభ్యసించి.ఉద్యోగం చేస్తూ అనేక డిగ్రీలు పొందారు అని అన్నారు. సమాజంలోని పేదరికం,సామాజిక అసమానతలు,వంటిఅంశాలపై రచనలుచేసి అనేక మార్పులు తీసుకొని వచ్చారు అని,దేశ స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ బాలప్ప,అమీనా,హెచ్.నర్సింహా,మనీలా,రాజశ్రీ,లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## గతపాలకుల మాదిరిగా

## బలవంతపు భూసేకరణ చేయకండి


మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

**నారాయణపేట టౌన్, జూలై 31 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా గత పాలకుల మాదిరిగా నియంతృత్వ పోకడలకు స్వస్తిపలకాలని వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య అన్నారు. మున్సిపాలిటీ పార్క్ వద్ద చేపట్టిన దీక్ష నేటితో 17వ రోజుకు చేరుకుంది. రిలే దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 17రోజులుగా దీక్షలు చేస్తున్న రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా ఉద్యమాన్ని నిరుగార్చే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం మొండిగా 14లక్షలకు ఎకరం భూమి సేకరించి రైతుల కడుపుకొట్టడం మానుకోవాలన్నారు. భూమి కోల్పోయిన రైతుకు బతుకు భరోసా కల్పించాల్సిన బాధ్యతనుండి ప్రభుత్వం తప్పించుకుంటే రైతు ఉద్యమం మరింత ఉధృతం చెస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో అధికార పార్టి నాయకులు రైతులకు సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని భయపెట్టచూస్తే గత పాలకులకు పట్టిన గతిపడుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం భూనిర్వాసిత సంఘం ప్రతినిధులతో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఏడివెల్లి గ్రామానికి చెందిన రైతులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసిత సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామారెడ్డి, మచేందర్,బాల్రామ్,మహేష్ కుమార్ గౌడ్, ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**ఊట్కూర్ జూలై 31 ప్రభాతవార్త :** జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలోని ఉట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలో విద్యార్థులులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్ లక్ష్మికాంత్, మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీస్కొనిరావలని కోరారు. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్ లక్ష్మీకాంత్, స్టాఫ్, మరియు పిల్లలు పాల్గొన్నారు.
31ఎంబిఎన్ఆర్ 7: అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### పోలీసు, రెవిన్యూ అధికారులు


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట,జూలై31 ప్రభాతవార్త:** జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరుగుతుంది అని కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవల సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆందోళనపై స్పందించిన కలెక్టర్

### సమస్యల పరిష్కారానికి అధికారులకు కఠిన ఆదేశాలు


విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్


మెనూ ప్రకారం భోజనాన్ని చేస్తున్నారా లేదా అని పరిశీలిస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్, జూలై 31, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిబా పూలే బిసి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ సంతోష్ స్పందించారు.విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకున్నామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కొరతపై రోడ్డెక్కి ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పాఠశాలను స్వయంగా సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఏదైనా సమస్యను చట్టబద్ధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, మీ భద్రత మాకు అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నామని, రోడ్డెక్కే ప్రయత్నాలు ప్రమాదాలకు దారితీయే అవకాశముండటంతో అలాంటి పరిస్థితి మళ్లీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకూడదని అన్నారు. పాఠశాలలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్వైజర్ నవీన్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్, వార్డెన్, హౌస్‌మాస్టర్‌లపై మెమో జారీ చేసినట్లు తెలిపారు.విద్యార్థులపై బెదిరింపులకు పెడుతున్న పాఠశాల భవనాన యజమానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు మరుగుదొడ్లను ఉపయోగించుకొనాలని, నెల రోజులలో అందరికీ సరిపడేలా కొత్త మరుగుదొడ్లు, బాత్రూంలను నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం న్యాయమైన పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. నాణ్యతలేని బియ్యాన్ని వెంటనే తిరిగి పంపి మంచి బియ్యాన్ని తెప్పించుకోవాలని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాఠశాలలో ఆర్.ఓ. ప్లాంట్ పనిచేయడం లేనందున తాగడానికి వెంటనే మినరల్ వాటర్ అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిత్యం బాధ్యతతో ఉండాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత విషయంలో పూర్తి నిఘా పెట్టాలని తేల్చి చెప్పారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆకస్మిక తనిఖీ చేశారుఉండవెల్లి మండలం కలుగొట్ల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇటీవల ఒక విద్యార్థినికి పాము కాటు అనుమానంతో ఆసుపత్రికి తరలించిన ఘటనపై ఆమెతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత గల అంశం కావడంతో, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, పాములు , హానికర కీటకాలు దూరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజూ అందించాలని ఆదేశించారు. పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేసి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ అనీల, ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ, కేజీవీవీ ప్రిన్సిపాల్ పరిమళ,సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్, వార్డెన్ రేణుక, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులను ఆదుకోవాలంటూ మంత్రికి వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

**ఆత్మకూరు జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వరి పంటకు మద్దతు ద్వారా ప్రకటించినట్లు గాని చెరుకు రైతులకు సైతం మతం ద్వారా ప్రకటించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలంటూ కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ రైతు సంఘం మడి జిల్లా అధ్యక్షులు రాజన్న ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఆంజనేయులు తదితరులు రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ మరియు క్రీడలు అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చిలుక రైతుకు కనీసం మద్దతు ధర లభించకపోవడం చేత రైతులు ముందుకు రావడంలేదని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి తమిళనాడు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో చెరుకు పంటకు టన్నుకు వెయ్యి రూపాయలు మద్దతు ధర ప్రకటించిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అపరాల గ్రామ సమీపంలో ఉన్నటువంటి చెరుకు ఫ్యాక్టరీ వరకు ముమ్మళ్ళపల్లి గ్రామం నుండి డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేసి చెరుకు రవాణా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు ఉద్దీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా వారు విలేకరులకు తెలిపారు.


మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లాను సన్మానిస్తున్న మంత్రి

**ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ సన్మానించిన మంత్రి**

ఆత్మకూరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టిన రహమతుల్లాని మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రికి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పలు విధాలుగా విజ్ఞప్తి చేస్తూ ఆత్మకూరు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం రెండు కోట్ల 85 లక్షల నిధులను తక్షణమే మంజూరి చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ కోరారు. గత నలభై సంవత్సరాలుగా పురాతన భవనంలో కొనసాగుతున్న ఆత్మకూరు మార్కెట్ కమిటీ నూతన భవన నిర్మాణం కోసం 85 లక్షల రూపాయలు అంతేకాకుండా మార్కెట్ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రెండు కోట్ల నిధను తక్షణమే విడుదల చేసి మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో పలువురు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు పరమేష్ వెంకట నరసింహారావు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి


ఉప్పునుంతల పిఎసిఎస్‌లో యూరియా స్టాక్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**ఉప్పునుంతల, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలని అచ్చంపేట డివిజనల్ వ్యవసాయ సంచాలకులు సూచించారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో విక్రయిస్తున్న యూరియా కేంద్రాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మరియు ఆగ్రో రైతు సేవా కేంద్రంలలో యూరియా నిల్వలను పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారికి సూచిస్తూ, యూరియా విషయంలో రైతులు ఎక్కడ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచిస్తూ యూరియా అధికంగా వాడడం వల్ల పంటల్లో పచ్చదనం పెరిగిపోయి పంట నష్టం చేసే చీడ పీడల ఉధృతి పెరిగి వాటి నివారణకు రైతులు అధిక పెట్టబడులు పెట్టవలసిన అవసరం వస్తుందని తెలిపారు. అదేవిధంగా అధిక యూరియా వాడకం చేపట్టడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని అత్యధికంగా యూరియా వాడిన పొలాలు భవిష్యత్తులో పంటలు పడడానికి వీలు లేకుండా మారి పోతాయని ఆయన తెలిపారు. అత్యధికంగా యూరియా నిల్వలో అత్యధికంగా యూరియా వాడటం వల్ల మనుషులలో వచ్చే క్యాన్సర్ లాంటి వ్యాధులు పంటలకు వచ్చే అవకాశం ఉందని రైతులు వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మేరకు ఎరువులు దశలవారీగా పంట కాలంలో వాడి పంట దిగుబడి పెంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అచ్చంపేట డివిజనల్ వ్యవసాయ శాఖ సంచాలకులు రైతులకు అవగాహన కల్పించారు. యూరియా కేంద్రాలను తనిఖీ చేసిన వారిలో అచ్చంపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సంఘ సీఈవో కొత్త రవీందర్ రావు, ఆగ్రో రైతు సేవా కేంద్రం నిర్వాహకులు యాదయ్య, విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వృధాగా పోతున్న మంచినీరు

## పట్టించుకోనేది ఎవరు ?


మంచినీరు వృధాగా పోతున్న దృశ్యం

**మద్దూర్, జూలై 31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో కుమ్మరి గల్లీలో మంచినీరు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వృధాగా పోతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కుళాయి దగ్గర ప్రతినిత్యం పందులు విపరీతంగా ఉండడం వలన అక్కడికి మంచి నీళ్లు పట్టుకోవడానికి వెళ్లాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు. ఆ కులాయికి ఆన్ ఆఫ్ ట్యాప్ లేకపోవడం నీరు వృధా అవుతుందని పలువురు తెలియజేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే కులాయికి టాప్ అమర్చాలని కోరుతున్నారు.

### రోడ్డు ప్రమాదంలో

## గాయపడిన మహిళ మృతి

**బాలానగర్,జూలై 31 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై లెనిన్ వివరాల ప్రకారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మునగాల గ్రామానికి చెందిన నందిని రెడ్డి (26) ఆమె భర్త వినోద్ రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి ఆత్మకూరు వెళుతుండగా బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో ఆగి ఉన్న డీసీఎంను ఢీకొని భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. నందిని చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మరణించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### ఉర్దూ మీడియం పాఠశాలలో

## విచ్చలవిడిగా తిరుగుతున్న పందులు


స్కూల్ ఆవరణలో పందుల స్వైరవిహారం

**మద్దూర్,జూలై 31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఉర్దూ మీడియం హై స్కూల్లో ప్రతిరోజు పందులు విచ్చలవిడిగా తిరుగుతున్న టీచర్లు కానీ అధి కారులు గాని ఏ మాత్రం పట్టించుకోవడంలేదు.పందుల నుంచి డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయి స్కూ ల్ దగ్గర ఈ విధంగా పందులు తిరిగితే మా పిల్లల పరిస్థితి ఎలా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# తండ్రి ఆశయసాధనలో తనయుడు...

### - పాండురంగారెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూర్తి భరోసా


ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో ప్రసంగిస్తున్న పాండురంగారెడ్డి కుమారుడు హర్షిత్‌రెడ్డి ఫైల్



పాండురంగారెడ్డితో ఎమ్మెల్యే వంశీకృష్ణ ఫైల్

**వంగూరు, జూలై 31 ప్రభాతవార్త:** పేదల ఇళ్లలో ఏ కష్టం వచ్చిన తన కుటుంబ సభ్యులకు వచ్చినట్లు భావించి ముందు ఉండి సమస్యను పరిష్కరించిన పాండురంగారెడ్డి అకాలమరణం కాంగ్రెస్ పార్టీకి, తనని నమ్మిన కార్యకర్తలకు తీరని లోటే జరిగింది. అదే నమ్మకాన్ని తన తనయుడు హర్షిత్‌రెడ్డి తండ్రి ఆశయాసాధనను కొనసాగించేందుకు మిట్టసదగోడు గ్రామ ప్రజలకు, వంగూరు మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. అదే సమయంలో గత 30సంవత్సరాలుగా వంగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎమ్మెల్యే గెలుపు, మండలంలో నిర్వహించిన స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు చేసిన కృషిని మరువకుండా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాండురంగారెడ్డి కుటుంబానికి అండగా ఉండి, అన్నివిధాలా ఆదుకుంటానని భరోసా కల్పించడంతో పాటు, పాండురంగారెడ్డికి పార్టీలో ఎలాంటి హోదా ఉందో అదే తరహాలో అతని కుమారుడు హర్షిత్‌రెడ్డికి కల్పించి ముందుకు నడిపిస్తామని దివంగత పాండురంగారెడ్డి సంసరణ సభలో హామీ ఇవ్వడంతో మండల ప్రజలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ మీద పూర్తి స్థాయిలో అభిమానం కలిగిందనే చెప్పవచ్చు. అదే సభలో మండల సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి సైతం పాండురంగారెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడి పాండురంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉండి రానున్న రోజుల్లో పాండురంగరెడ్డి కుమారుడికి ప్రముఖ స్థానం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన ప్రజల ముందే వివరించారు. పాండురంగారెడ్డి ఏనాడు కూడా స్వార్థంతో పనిచేయలేదని నిస్వార్థంగా తనను నమ్మిన కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగిన అతని కుటుంబానికి భరోసా కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మండల నాయకులు హామీ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే ఎలాంటి లోటు ఉండదని నమ్మకాన్ని కల్పిస్తున్నారు. మండలంలో నిర్వహిస్తున్న సమావేశాలకు పాండురంగారెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి హాజరు కావడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీని రానున్న ఎన్నికల్లో నిలబెట్టుకుంటుందని నమ్మకాన్ని పాండురంగారెడ్డి నమ్మిన కార్యకర్తలకు తేటతెల్లమవుతుందని స్పష్టమవుతోంది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నేటి వరకు కార్యకర్తలకు ఇచ్చిన హామీని ఎక్కడ కూడా ఒమ్ము చేయకుండా కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇప్పుడు కూడా పాండురంగారెడ్డి కుటుంబానికి అండగా నిలిచి ఆకుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటారనే నమ్మకాన్ని కల్పిస్తున్నారు.

## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

### సలహాదారుల కమిటీ సభ్యులుగా జిల్లా వాసి ముచ్చర్ల దినకర్ రావు



ముచ్చర్ల దినకర్ రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, వెన్నెల, కంజీర సాహిత్యఅకాడమీ అధ్యక్షులు,నంది అవార్డు గ్రహీత ముచ్చర్ల దినకర్ రావుకు భాషా సంస్కృతిక శాఖ సలహాదారు కమిటీ సభ్యులుగా చోటు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులుజారీ చేసింది.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక దురాచారాలు, చెడు అంశాలపై చర్చించడానికి సంస్కృతి, కళ సాహిత్యం ద్వారాప్రజలకు అవగాహన కల్పించడంద్వారా వాటిని ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించడానికి కమిటీ చైర్మన్ కోదండరామ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పనిచేయనున్నారు. ప్రభుత్వం ఇరవై (20) మంది పండితులు, ప్రముఖ కళాకారులు, సాహిత్య ప్రముఖులతో ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసింది.అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ముచ్చర్ల దినకర్‌రావుకు చోటు కల్పించడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముచ్చర్ల దినకర్ రావు, మీడియా అక్రిడిటేషన్ జిల్లా కమిటి సభ్యులుగా పనిచేశారు. ఆయన1997 నుండి నాగర్ కర్నూల్ పట్టణంలో పలు పత్రికల్లో పనిచేస్తూనే స్థానిక చరిత్ర, సంస్కృతి తెలంగాణ సంప్రదాయాలనువర్తమానసమాజానికి అందించే ప్రయత్నంలోభాగంగా ప్రప్రథమంగా కవితాకళానిధి శ్రీకపిలవాయిలింగమూర్తి జీవనచిత్రం రూపొందించి మే,2012న రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు.ఈ డాక్యుమెంటరికి 2011 సంవత్సరానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ద్వితీయ నందిఅవార్డు దక్కింది.2018లో పెబ్బేరు వాస్తవ్యులైన డా. శ్రీ నారాయణ రెడ్డి సమకాలీ కులు దావల్లపురెడ్డిబుచ్చారెడ్డి గారి మీదవారి సంపద్వంతమైన తెలుగు భాషా సాహిత్యాన్ని తెలియచెప్పేందుకు డాక్యుమెంటరి రూపొందించి సాహితి రంగంలో వారి కృషిని భవిష్యత్ తరాల కోసం భద్రపరిచి,అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 100సం.లచరిత్రను భవిషత్తు తరానికి తెలపడం కోసంజిల్లా అంతా దాదాపు వేలకిలో మీటర్లు ప్రయాణం చేసి పాలమూరు దర్శనం పేరిట వీడియో డాక్యుమెంటరీని రూపొందించారు. అలాగే వెన్నెల సాహిత్య అకాడమి, తెలంగాణ వికాససమితి ఆధ్వర్యంలో వరుసగా దాదాపు14 పుస్తకాలు ప్రచురించి, 3 డాక్యుమెంటరీలతో పాటు అడియో క్యాసెట్‌రూపొందించి,వివిధ అంశాలపై అనుభవంకలిగిన నాగర్‌కర్నూల్ జిల్లావాసి అయిన ముచ్చర్ల దినకర్‌రావుకురాష్ట్ర ప్రభుత్వం తెలంగాణభాషా సంస్కృతి శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడిగా చోటు కల్పించడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి శక్తి సామర్థ్యాలు కల్పించాలి

■ అమ్మవారిని వేడుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

**గద్వాల టౌన్, జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారమై వారు సుఖసంతోషాలతో జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరింతశక్తి, సామర్థం కలగాలని శ్రీ జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం సాయత్రం కుటుంబ సమేతంగా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి కి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర అభిషేకం కూడా నిర్వహించారు. శ్రీజోగులాంబ దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య,ఆర్డీవో అలివేలు,అలంపూర్ తాసిల్దార్ మంజుల,ఈ.ఓ పురేందర్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

**కల్వకుర్తి, జూలై 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మార్చాలగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మార్చాల గ్రామ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ఇబ్రహీం, ఆర్డీఓ కార్యాలయ అధికారికి సదరు డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో కానీ ప్రభుత్వ ఏ సంస్థలోనైనా పనిచేస్తున్న సిబ్బంది ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా తన విధి విధానాలను కొనసాగించాలనేవి ప్రభుత్వ నిబంధనలు. కానీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ రేషన్ డీలర్ ఎండీ.దస్తగిరి కల్వకుర్తి మండల రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఇటీవల మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజకీయ పార్టీ గ్రామ అధ్యక్షులుగా కొనసాగుతున్న దస్తగిరి రేషన్ డీలర్ కావడంతో వివిధ పార్టీలకు చెందిన ప్రజలుతాను అందిస్తున్న రేషన్ సరుకులను తెచ్చుకోవడానికి రేషన్ షాప్‌కి వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తూ ప్రజలకు ఏ విధమైన న్యాయం చేస్తారని వారు ప్రశ్నించారు. రాజకీయ పార్టీ అండగా పెట్టుకొని రేషన్ సరుకుల పంపిణీలో తన ఇష్టానుసారంగా వ్యవహరించే విధంగా ఇప్పుడే అతని శైలి కనబడుతుందని వారు వాపోతున్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, రేషన్ డీలర్‌గా నేనే కొనసాగుతాననే ధీమాలో ఉన్నారేమో, రాజకీయాలు చేయాలనుకుంటే రేషన్‌డీలర్ షిప్‌ను వదులుకుంటే ఇతరులకు జీవనోపాధి అయిన లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై సదరు అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిచో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయిని రాజశేఖర్, 53వ బూత్ అధ్యక్షులు కంకల బాలమల్లయ్య, 54వ బూత్ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, 55వ బూత్ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, బిజెపి నాయకులు జంగయ్య, లక్ష్మయ్య, యాదయ్య, సాయి తదితరులు ఉన్నారు.

## పని గంటల పెంపు జీవో రద్దు చేయాలి

**నారాయణపేట టౌన్, జూలై 31 ప్రభాతవార్త:** పని గంటల పెంపు జీవో 282 ను వెంటనే రద్దు చేసి, కనీస వేతనం 26వేలకు పెంచాలని టియూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. హన్మేశ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం టియూసీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్క్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎనిమిది గంటల పనివిధానం రద్దు చేసి 282 జీవో తెచ్చి కార్మికులకు పని భారం పెంచిందన్నారు. కార్మికులకు అరకొర వేతనాలు ఇస్తూ ఇరవైనాలుగు గంటలు పని చేపిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలమైన విధానాలు తెస్తూ కార్మిక ద్రోహానికి పాల్పడుతున్నదనిఅన్నారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలు రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామనీ, కనీస వేతనాలు అమలు చేస్తామనీ, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు అమలు చేస్తామనీ, ఆటో కార్మికులకు నెలకు 12 వేల భృతి ఇస్తామనీ, కేజీబీవీ, మధ్యాహ్న భోజన కార్మికులందరికీ బిల్లులు సకాలంలో చెల్లిస్తామనీ, గౌరవ వేతనం పెంచుతామనీ, గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేస్తామనీ, చేనేత కార్మికులను అన్నిరకాలుగా ఆదుకుంటామని ఇలానాలుగు వందల ఇరవై (420) హామీలు ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్న కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించ లేదన్నారు.ప్రభుత్వాల మెడల్వంచి హక్కులు సాధించుకోవాలన్నారు. మున్సిపల్ పార్క్ నుండి పాత బస్టాండ్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము, కాశీనాథ్,నరసింహ, చేనేత కార్మిక సంఘం నాయకులు కెంచే నారాయణ, చెన్నప్ప,సలీం, సుజాత ప్రశాంత్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## బీసీలను విస్మరించిన బిజెపి

### బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్

**దేవరకద్ర, జూలై31 ప్రభాతవార్త:** బీసీలకు బీజేపీలో స్థానం లేకుండా చేయడం,విస్మరించే ప్రయత్నాలు చేయడం ఆ పార్టీ అగ్రనేతలకు తగదని బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్ అన్నారు. దేవరకద్ర నియోజక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పర్యటనలో భాగంగా అతని ముందు రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్‌ని అవమానకరంగా గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ, వెనుక ఉండి చేయించినటువంటి ఎంపీ డీకే అరుణ కు భవిష్యత్తులో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్‌కు మూడుసార్లు మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చి తప్పుకున్న సంగతిని మరిచిన మీరు, భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి సంఘటనలు జరిగిన బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ప్రచార బాధ్యతలు తీసుకున్న మహబూబ్ నగర్ ఎంపీ గా పోటీలో ఉన్న డీకే అరుణ గెలుపు గురించి అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలు నాయకులతో మమేకమై ఉన్నటువంటి శాంతి కుమార్ ను ఇలా అవమానించడం సిగ్గుచేటు అని శేఖర్ మండిపడ్డారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ సాగర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అత్యధికంగా బీసీలు ఉన్నందున భవిష్యత్తులో దేవరకద్ర నియోజకవర్గం బీసీల నియోజకవర్గంగా మారుస్తామని అన్నారు. బీసీలను అవమానించి పార్టీలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు.రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మన ఓటు మనకే వేసుకుందాం అనే నినాదంతో ముందుకెళ్లి రిజర్వు స్థానంలో కూడా బీసీలను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. బిజెపి కోశాధికారిశాంతికుమార్‌ను అవమానించడం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ వివిధ కుల సంఘ నాయకులు, రాములు యాదవ్, ఉషన్న,నేత కార్మికుడు, మహేంద్ర, నరేష్ యాదవ్, వంశీ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలి

### - డీఈఓ రమేష్ కుమార్



మోడల్ పాఠశాలను తనిఖీ చేస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

**వెల్దండ,జూలై31 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను గురువారం డీఈఓ రమేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్‌లో ఉత్తీర్ణతశాతం తక్కువగా ఉందని, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ రమేష్ కుమార్ ఆదేశించారు. ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదలతో పాటు చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా కోట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీచేశారు.స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో డీఈఓ మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి డీఈఓ హాజరయ్యారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## అభివృద్ధికి నిదర్శనం చిట్టెం కుటుంబం

■ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మాగనూర్, జూలై 31 ప్రభాతవార్త:** అభివృద్ధికి నిదర్శనం చిట్టెం కుటుంబమని గుర్తించి పలు సభలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడినట్లు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం మాగనూర్ మండల కేంద్రం పెద్ద వాగును పరిశీలించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి తరలిస్తున్న ఇసుకను నిలిపివేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకం కాదని, మండల కేంద్రనికి భవిష్యత్తులో తాగునీటి సమస్య, రైతులకు సాగునీరు సమస్య ఉంటుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వ పనులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మన ఊరు మన ఇసుక దాసర్ దొడ్డి, టిఎస్ ఎండిసి సత్యరం రీచులలో నుండి ప్రాజెక్టుకు ఇసుకను తరలించాలని సూచించారు. జిల్లా అధికారులకు ఇక్కడి సమస్యలపై పూర్తిగా అవగాహన లేదని, వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు మేలుజరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దాదాపు 40 సంవత్సరాలు ప్రజల కోసం సేవలందించిన చిట్టెం కుటుంబ సూచనలు పరిశీలించాలని కోరారు. చిట్టెం కుటుంబం ప్రాణ త్యాగాలు చేసి ప్రజల ఆశయాలకు పునాదులు వేసిందని చెప్పారు.ప్రాజెక్టు రిపోర్ట్ లేకుండా పనులు చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని, అభివృద్ధి జరిగితే పార్టీలతో సంబంధం లేకుండా సహకరిస్తామన్నారు. సాగునీరు అందడం లేదని రైతుల అభీష్టం మేరకు రైట్ లో లెవెల్ కెనాల్‌ను మండల కేంద్రంలో పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. సమస్యలను వీలైనంత త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని అధికారులను కోరారు. ఈయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## భూభారతి దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

■ ఆర్డిఓ డి.సురేష్



తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆర్డీవో సురేష్

**బిజినేపల్లి, జూలై31 ప్రభాతవార్త:** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించాలని ఆర్డిఓ డి.సురేష్ సూచించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆర్డిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రైతులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని,పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్,పీవోపీ, డీ.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి తగినచర్యలుతీసుకోవాలని ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశించారు. చేపట్టిన చర్యలపై తిరిగి సమీక్షించడం జరుగుతుందన్నారు. మీసేవా ద్వారా వచ్చే బర్త్, డెత్, ఆదాయ,స్థానికం,యాఫ్‌లైన్ సర్టిఫికెట్స్‌ను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సూచించారు. తాసిల్దార్ కార్యాలయం ముందు పారుతున్న మురుగునీరు, పారిశుధ్యంపై వెంటనే సంబంధిత పంచాయతీ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు.

## బాధితుడికి చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**నవాబుపేట,జూలై31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంసింగ్ తాండ గ్రామపంచాయతీకి చెందిన కేతావత్ నార్యనాయక్‌కు రూ. 2,50,000 రెండులక్షల 50 వేలు ఎల్‌ఓసి చెక్కును ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది. గత కొన్ని నెలలుగా నార్యానాయక్ వెన్నెముక సమస్యతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం దవాఖానలోచేర్పించారు. చికిత్స చేయించడం కోసం కావాల్సిన డబ్బులు లేకపోవడంతోస్థానిక నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తన క్యాంపు కార్యాలయంలో గురువారం రూ.2,లక్షల యాభై వేల రూపాయల విలువచేసే ఎల్‌ఓసి చెక్కును స్థానిక నాయకుల సమక్షంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాంసింగ్ తాండ మాజీ ఎంపిటిసి జ్యోతి అంబాదాస్, గ్రామ అధ్యక్షుడు పెద్ద పాండు, వార్డు మెంబర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

**బిజినపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** అల్లీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మలిశెట్టి కృష్ణయ్యను ఆ పార్టీ మాజీ చైర్మన్‌లు గురువారం పరామర్శించారు. ప్రమాదవశాత్తు గాయాలపాలై హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కృష్ణయ్యనుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాలరాజు గౌడ్ పరామర్శించి ధైర్యంచెప్పారు. తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.

## యువకుడికి గాయాలు

**పెబ్బేరు, జూలై31 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీ చెలిమిళ్ళ గ్రామం దగ్గర జానంపేట గ్రామానికి చెందిన గోపాల్ పెబ్బేరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో జానంపేటకు వెళుతుండగా చెలిమిళ్ల దగ్గర టు వీలర్ అదుపుతప్పి తలకు బలమైన గాయాలు తగలదంతో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు.108 వాహనదారులు తలకు తీవ్రమైన గాయాలు కావడంతో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమం

**ఊట్కూర్, జూలై 31 ప్రభాతవార్త :** హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ కార్తీక్‌కుమార్ అన్నారు. ఊట్కూరు మండల పరిధిలోని పులిమామిడిలో ప్రాథమిక వైద్య కేంద్రం వద్ద ఆశావర్కర్లతో "అడ్వోకసి"సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ దాని నిర్ధారణ, వ్యాధి లక్షణాలు, చికిత్స వంటి అంశాలపైసంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మక్తల్ టౌన్, జూలై31 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ కుంట జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డా. మణికంఠ గౌడ్, కో చైర్మన్లు లయన్ డా. రాజేష్‌గౌడ్,లయన్ డా.అశోక్, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందించి తగు జాగ్రత్తలు వివరించారు. అనంతరం వైద్య శిబిరంకు సహకరించిన డాక్టర్ తిరుపతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ లను శాలువా,మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ రేవతి లయన్స్ క్లబ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, డాక్టర్‌శ్రీరామ్,జాయింట్ సెక్రటరీమామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు కర్ని స్వామి, గవినోళ్ల జైపాల్ రెడ్డి, అంబాదాస్, రఘు ప్రసన్న భట్, కట్టా వెంకటేష్, కొండా విజయ్, శరణప్ప, వాకిటి రమేష్, భార్గవ్ రాణా,హెల్త్ సూపర్ వైజర్ నిహారిక ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ నూతన ఎంపీడీవోగా రహిమతుద్దీన్

**మద్దూర్,జూలై31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నూతన ఎంపీడీవోగా రహమతుద్దీన్ మక్తల్ నుంచి మద్దూరుకు బదిలీపై వచ్చారు.మద్దూర్ ఎంపీడీవోగా పని చేస్తున్న నరసింహారెడ్డి బుధవారంరోజు పదవి విరమణ చేయడంతో ఇక్కడ రహమతుద్దీన్ గురువారం రోజు పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

■ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**నారాయణపేటప్రతినిధి, జూలై31 ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావోబేటీ పడావో పథకంలో భాగంగా అథ్లెటిక్స్ క్రీడాకారిణిలకు స్పోర్ట్స్ డ్రెస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా రంగంలో బాలికలు రాణించాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించిందన్నారు.వినూత్న కార్యక్రమాలతో బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకటేష్, అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ, పీఈటీ సాయినాథ్, అక్తర్ పాషా, ఖేలో ఇండియా కోచ్ హారిక దేవి, జిల్లామహిళా సాధికారత కేంద్రం జిల్లా సామన్వయకర్త నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, క్రికెట్ కోచ్ అజయ్, అథ్లెటిక్స్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.




క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేసిన అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

## భక్తి ద్వారానే ముక్తి లభిస్తుంది

**వెల్దండ, జూలై 31 ప్రభాతవార్త:** నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికకలఅలవాటు చేసుకోవాలని భక్తిద్వారానే ముక్తి లభిస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కుందారం తండాలో శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గురువారం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయఅభివృద్ధికి తనవంతుగా రూ.2.50లక్షల విరాళాన్ని కుందారం తండా దేవాలయ నిర్వాహకులకు అందించారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని అన్నారు.కార్యక్రమంలో దేవాలయకమిటీ సభ్యులు గన్యా నాయక్, రవీందర్, లోక్యనాయక్, మోతిలాల్, బద్య, లోకేష్,సోమ్లా, శంకర్, నవీన్, సురేష్, మహేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, జూలై 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిరామ్ కిషన్‌రావునుమర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలిశ్రీనివాస్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గోవర్ధన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐకి ఆత్మీయ వీడ్కోలు

**తెలకపల్లి, జూలై31 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ఏఎస్ఐ చింతల నారాయణ అభినందన సభను గురువారం మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా డి.ఎస్.పి శ్రీనివాస్ హాజరై పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలతో మమేకమై సోదర భావంతో సమర్థవంతమైన సేవలను అందించారని,అదేవిధంగా నిత్యం ఎన్నో సవాళ్లతో కుడుకోని ఉన్న పోలీసు ఉద్యోగాన్ని సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి.నరేష్, నాగర్ కర్నూలు ఎస్సై గోవర్ధన్, స్థానిక వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పత్రిక పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రేమ్‌చంద్ జయంతి

**మద్దూర్, జూలై 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సవిత మాట్లాడుతూ ప్రేమ్‌చంద్ సాహిత్యం సమాజంలో చైతన్యం తెచ్చిన తీరును ఆమె కొనియాడారు ఆయన రచనలైన గోధన్,నిర్మల, వంటి కథలు సామాజిక అసమానతలపై వెలుగు చూశాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, వెంకటప్ప, ప్రేమ్చంద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

### వదంతులు నమ్మొద్దు : వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్

**నవాబుపేట, జూలై 31 ప్రభాతవార్త:** గురువారం మండలంలో రైతుల అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉందని, ఎవరుఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులను ఆందోళన పరిచే వదంతలను నమ్మొద్దని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ అన్నారు. సింగిల్ విండో కార్యాలయానికి సరఫరా జరిగిన యూరియా, రైతులకు పంపిణీ చేసిన బస్తాలను పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు మండలంలో పంటల కోసం యూరియా ఇబ్బందులు రావొద్దని షాపులవారీగా ఈ గ్రామాలలో ఏర్పాటు చేశాం అన్నారు. చౌడూర్ 450 ,అమ్మాపూర్ గేట్ 270,నవాబ్ పేట లో అగ్రి యార్డ్ షాప్స్‌వద్ద 300, శ్రీ 500,మన గ్రోమర్ 100,కిసాన్ సేవా సంస్థవద్ద 300లు యూరియ బస్తాలు మొత్తం 1920 అందుబాటులో వున్నాయిఅన్నారు. రైతు సోదరులు గమనించాలని రైతులకుసరిపడా యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు .యూరియా అవసరం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకొని అందుబాటులోని సింగిల్ విండో గోదాముల వద్దకు వెళ్లి యూరియా తీసుకోవాలన్నారు. రైతులు ఆందోళన చెందకుండా అందుబాటులో ఉన్న యూరియాని తీసుకువెళ్లాలని సూచించారు.యూరియా విషయంలో ఎలాంటి వదంతులు నమ్మొద్దని, రైతుల అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉందని మరోమారు స్పష్టం చేశారు.

## విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

■ డీఎస్పీ వెంకటరెడ్డి

**కల్వకుర్తి, జూలై31 ప్రభాతవార్త:** సమస్య పరిష్కారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారి పట్ల, విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి డీఎస్పీ వెంకట్‌రెడ్డి కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను, కేసు ఫైల్స్‌ను తనిఖీ చేశారు. అదేవిధంగా దొంగతనాలు చోటు చేసుకోకుండా రాత్రి సమయాల్లో గస్తీనిర్వహించాలని,పాత నేరస్తులను రాత్రి సమయంలో తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలి అని సూచించారు. అదేవిధంగా సిబ్బంది సైబర్ నేరాల పట్ల, సీసీ కెమెరాలు పెట్టుకోవడం వలన ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసుల యొక్క ఇమేజ్ పెంచే విధంగా పోలీస్ సిబ్బంది పనిచేయాలని సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది యోగక్షేమాలుఅడిగి తెలుసుకుని శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటూ విధుల పట్ల ఏకాగ్రత కలిగి ఉండాలని సిబ్బందికి తెలిపారు.కార్యక్రమంలో సిఐ కల్వకుర్తి నాగార్జున, ఎస్సై కల్వకుర్తి మాధవరెడ్డి, ఏఎస్ఐలు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు, మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**అమరచింత జూలై 31,ప్రభాతవార్త:** గ్రామాలలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య కార్యకర్తలు కోరారు. గురువారం అమరచింత మండల లోని నాగల్ కడుమూర్ గ్రామంలో బిజెపిబూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని ఆమె కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల కోసం కలిసికట్టుగా పని చేయాలని ఆమె అన్నారు.అలాగే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వంపంపిణీ చేస్తుందనిచెప్పుకోవడం సిగ్గుచేటని ఆమె అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 వసంతాల వికాసి భారతీయ అమృతకాలం సేవను పరిపాలన సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.బిజెపి అమరచింత మండల కార్యదర్శి,వినోద్ కుమార్, మల్లారెడ్డి, భీమిరెడ్డి, వినోద్,నరేష్, దేవర్ల మహేష్, రామకృష్ణ, మహేష్, ఆయా గ్రామాలకు అధ్యక్షులు పాల్గొన్నారు.


వరి నాట్లు వేస్తున్న వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు

## విద్యార్థులకు 'సాగుబడి' పాఠాలు

**బిజినేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** సాగుబడి పాఠాలు తరగతి గదిలో నేర్చుకోవడమే కాకుండా విద్యార్థులకు సాగుబడిలో అనుభవ పాఠాలు నేర్చుకునే అవకాశం దొరికిందని పాలెం వ్యవసాయ పరిశోధన స్థానంఏడిఆర్ డా. టి.రాంప్రకాష్ అన్నారు . పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గురువారం వరినారు నాట్లు వేశారు. ఏడిఆర్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం ద్వారా కలుగుతోంది అన్నారు. తరగతి గదుల్లో అధ్యాపకులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకున్న పాఠ్యాంశాలు, వ్యవసాయ విజ్ఞానాన్ని విద్యార్థులు సాగుబడిలో తెలుసుకో గలుగుతున్నారని చెప్పారు. వివిధ పంటల సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలు, మెళకువలు, పంటకాలం, పంటకు ఆశించే తెగుళ్ళు, వాటి నివారణ, పంట పెట్టుబడి, దిగుబడి ద్వారా వచ్చే ఆదాయం వంటి విషయాలపై అవగాహన కలుగుతుందని ఏడీఆర్ డా. రాంప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. కళ్యాణి, ప్రొఫెసర్ సరిత ఉన్నారు.

## జూరాల ప్రాజెక్టును సందర్శించిన జాగృతి అధ్యక్షురాలు


జూరాల ప్రాజెక్టును తిలకిస్తున్న కల్వకుంట్ల కవిత

**గద్వాల టౌన్ జూలై31, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఒక వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చిన తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించారు. గురువారం గద్వాల పట్టణంలో జరిగే వివాహవేడుకలకు వస్తూ ముందుగా జూరాల ప్రాజెక్టు చేరుకొని అక్కడ కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించి అనంతరం వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చంపపెట్టు లాంటిదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నుండి గెలుపొందిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌పార్టీలో చేరడంపైసుప్రీంకోర్టులో అనర్హతఎమ్మెల్యేలుగా ప్రకటిం చాలని కేసు వేయడంతో విచారించిన సుప్రీంకోర్టు నిర్దిష్ట కాలం మూడు నెలల్లోపు పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే విధంగా స్పీకర్కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినందున వారిపై గడువులోపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా పార్టీ మారినట్లు ఆమె గుర్తు చేశారు.

## స్నేహితునికి తోడుగా మేమున్నాం..

◆ వైద్యానికి రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేత

**నవాబుపేట, జూలై31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన మైనోద్దీన్ కి ఆక్సిడెంట్‌లో కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న తన తోటి జెడ్పిహెచ్ఎస్ కారుకొండ హై స్కూల్ 1993,1994 పదవ తరగతి బ్యాచ్‌కీ చెందిన తన తోటి స్నేహితులు తనకు ఆర్థిక సహాయంగా రూ.75 వేలు మైనోద్దీన్‌కి అందించారు. జెడ్ పిహెచ్ఎస్ కారుకొండ హై స్కూల్‌లో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ చాలా మంది విద్యార్థులు, ఈరోజు స్నేహితులకు ఎలాంటిఇబ్బందులువచ్చినా ముందుండి ఆసమస్యలో నుండి ఆ బాధితులను (తమ స్నేహితులకు) ఆర్థికంగా సహాయం చెయ్యడం, సమస్యలో నుండి వారిని బయట పడేయడం స్నేహితులుగా మా బాధ్యత అని మైనుద్దీన్ చిన్ననాటి స్నేహితులు అన్నారు. అరవింద్ కుమార్ (హెల్త్ డిపార్ట్మెంట్, కెసిరెడ్డి, లింగయ్య ఎన్‌టిపిసి. కెసిరెడ్డి శ్రీనివాసులు, సిఐ పోలీస్ డిపార్టుమెంట్ కేసి రెడ్డి రాజ్ కుమార్, రేషన్‌డీలర్ కెసిరెడ్డి శ్రీనివాసులు, గౌరీ శంకర్, ఇండస్ట్రీస్ట్ శశిధర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రవిచారి, వరప్రసాద్ అందరి సహకారంతో స్నేహితునికి తోడుగా నిలిచారు. స్నేహితుల తోడు ఉండటంతో మైనుద్దీన్ స్నేహితులకు రుణపడి ఉంటానని స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపాడు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించాలి

-ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద ధర్నా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై31,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 5న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరుతూ మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ వద్ద యూపీఎస్సీ నాయకత్వం కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా యుఎస్పిసి స్టీరింగ్ కమిటి నాయకులు టి.ఎస్.యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుకె.రవికుమార్, ఎన్.వెంకటేష్, జిల్లాఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌టిపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు మహమూద్, నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రతి పాఠశాలకు ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటిన పాఠశాలలకు ఐదు మంది టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు దశల పోరాటంలో భాగంగా రెండవ దశ జిల్లా కేంద్రంలో ఆగస్టు 5నజరుగే ధర్నాలోఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శ్రీశైలం,నారాయణమ్మ, ఉమాదేవి, వేణుగోపాల్, జయంతి, శ్రీనివాసులు, శంకర్, కతలయ్య,చంద్రయ్య,ఓంకార్,ప్రవీణ్,నర్సప్ప,కె.శివరాజ్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముడాలో అభివృద్ధి పథంవైపు భూత్పూర్?

**భూత్పూర్,జూలై 31,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)లో ఉన్న మహబూబ్‌నగర్,భూత్పూర్,జడ్చర్లలలో ప్రధానంగా భూత్పూర్ అభివృద్ధి పథంలో ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. జాతీయ రహదారి-44పై ఉండి నాలుగు ప్రధాన జిల్లా,రాష్ట్ర, జాతీయ రహదారులకు కూడలిగా ఉన్న భూత్పూర్‌కు అన్ని విధాల వనరులున్నాయని చెప్పకతప్పదు. భూత్పూర్ కూడలిగా తూర్పు దిశగా నాగర్‌కర్నూల్ శ్రీశైలం ప్రధాన రహదారి,పశ్చిమ దిశకు పాలమూరుతో పాటు కర్నాటక,మహారాష్ట్ర,ముంబయి లాంటి మహానగరాలు,ఉత్తర దిశకు హైదరాబాద్‌తో పాటు భోపాల్,నాగ్‌పూర్,మధ్యప్రదేశ్,లక్నో,ఢిల్లీ,కాశ్మీరంలాంటి సుందర మహానగరాలు, దక్షిణాన కర్నూల్,కడప,చెన్నయ్,కన్యాకుమారి లాంటి సుందర నగరాలకు ప్రధాన కూడలిగా ఉంది. అందుకే ముడాలో ఎక్కువ లాభపడేది ప్రధానంగా భూత్పూరేనని స్పష్టమౌతోంది. మహబూబ్‌నగర్,జడ్చర్ల,భూత్పూర్ పట్టణాలతో కూడిన మహబూబ్‌నగర్ క్లస్టర్ అభివృద్ధి కోసం రూపొందించిన రు.975.48కోట్ల విలువ చేసే ప్రణాళికా పత్రాన్ని మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణ,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కి అందజేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా భూత్పూర్‌తో పాటు మిగతా పట్టణాలలో సమగ్ర అభివృద్ధి అంటే విద్య,వైద్యం,ఉపాధి,గ్రీన్‌పార్కులు,స్టార్టప్‌హబ్‌లు,కమ్యూనిటీ సెంటర్లు,పార్కులు,క్రీడా వేదికలు అభివృద్ధిలోకి రానున్నట్లు తెలుస్తోంది.

## ఎర్రవల్లిలో మంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల, జూలై 31 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు. అలాగే జోగులాంబ అమ్మవారి దర్శనం కోసం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. గురువారం మధ్యాహ్నం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, జోగుల రవి మంత్రికి స్వాగతం పలికి సన్మానించారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నారాయణ నాయుడు, హుస్సేన్, అల్లా బకాష్, బ్రహ్మేశ్వర్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**ఇటిక్యాల, జూలై 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల జరిగే ప్రసవాల సంఖ్యను పెంచాలని గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎంల నెలవారీ సమావేశం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప. మాతృ శివ సంరక్షణ అధికారి డా. ప్రసూనరాణి. డిపిహెచ్ ఎన్ వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి లేబర్ గది, ఫార్మసీ గదిని పరిశీలించారు. . ప్రతి మంగళ శుక్రవారంలలో డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా గర్భిణీ స్త్రీలకు గ్రామాలలో పూర్తిగాఅవగాహన కల్పించాలని ప్రసవాలకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరాదని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఆ దిశగా గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రాధిక, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**నారాయణపేట ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ సర్వీస్ కార్యదర్శి వింధ్య నాయక్ తెలిపారు. గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ అధ్యక్షతన నారాయణపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో (ఫర్ బాయ్స్) ర్యాగింగ్ ముప్పు నివారణ గూర్చి ఆవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ర్యాగింగ్ ముప్పు నివారణ గురించి విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహనా కల్పించారు. ర్యాగింగ్ చేసిన లేదా చేసేవారికి సహకరించిన ఇద్దరికి సమన శిక్ష ఉంటుంది అన్ని తెలిపారు. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. బాల్య వివాహాలు,మానసికంగా, శారీరకంగా మాటలతో హింసించడం, విద్యార్థినీ, విద్యార్థులను పీడించడం, కలవర పెట్టడం, అవమాన పరచడం వంటివి నేరంగా పరిగణించి ఆరు నెలల జైలు శిక్ష లేదా వేయి రూపాయల జరిమానా విధించవచ్చు నని అన్నారు. ర్యాగింగ్ కారణంగా ఆపదలో ఉన్న విద్యార్థులకు సహాయం చేయడానికి భారతదేశం యొక్క నేషనల్ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ జూన్ 2009 లో పని చేయడం ప్రారంభించింది. టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ (1800 1805522)కి సంప్రదించాలని తెలిపారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ వింధ్య నాయక్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్స్ లక్ష్మిపతి గౌడ్ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి, నందు నామాజీ సీనియర్అడ్వకేట్, క్రాంతి అడ్వొకేట్ మరియు కళాశాల ప్రిన్సిపాల్స్, జగదీశ్వర్, ఉపాధ్యాయులు,ఆంజనేయులు పోలీస్అధికారి పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ, బాల రాజు నర్సిములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై31 ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతంపలికారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తాండ్ర పాపారాయ వెలమచౌల్ట్రీని ప్రారంభించిన మంత్రి జూపల్లి శ్రీశైల క్షేత్రంలోని "తాండ్రపాపారాయవెలమ చౌల్ట్రీ" ప్రాంగణంలోనూతనంగా నిర్మించిన కుర్మయ్యగారి శాంతమ్మనారాయణరావు భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదని, ఎవరు ఎక్కడ ఉన్నా సమాజహితం కోసం పాటుపడాలన్నారు. కార్యవర్గ సభ్యులు ఒక కుటుంబంగా శ్రీశైలంలో వసతి గృహం నిర్మించుకోవడం సంతోషకరం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన పులువురు ప్రజాప్రతినిధులు, ఆల్ ఇండియా


స్వామి వారి సన్నిధిలో మంత్రి జూపల్లి కృష్ణారావు



వెలమ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణమనేని పాపారావు,వైస్‌ప్రెసిడెంట్ తాండ్ర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

***శ్రీశైలం రిజర్వాయర్‌లో బోట్ నడిపిన మంత్రి ..***

శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు బోట్‌నడిపారు. బ్రహ్మగిరి (ఈగలపెంట) వద్ద మినీ లాంచీని పరిశీలించారు. బ్రహ్మగిరి నుంచి అక్కలమహాదేవి వరకు పర్యాటకులకు వెంటనే బోట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొనిరావాలని పర్యాటక శాఖఅధికారులను ఆదేశించారు. ఒక బోటుకు అదనంగా మరో బోటును అందుబాటులోకి తీసుకురావాలని, ఒక డ్రైవర్‌ను స్పేర్‌లో ఉంచాలని సూచించారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు

◆ నూతన అన్నదాన సత్రంను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**మానవపాడు, జూలై 31 ప్రభాతవార్త :** రూ.23 కోట్లతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనమును రాష్ట్ర పశుసంవర్ధక పాడి అభివృద్ధి మత్స్య క్రీడల, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుచిన్నారెడ్డి, మాజీఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అన్నదాన సత్రంను ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు ప్రత్యేక హోమం,కళ్యాణోత్సవంనందు మంత్రి, ఎమ్మెల్యే,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు మంత్రి ఎమ్మెల్యే వారికి ఆలయ ఇవ్వ మరియు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి కమిటీ సభ్యులు ప్రత్యేక పూర్ణకుంభంతో స్వాగతం పలికి మరియు బాల బ్రహ్మేశ్వర స్వామిఆలయంలో,జోగులాంబదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ప్రసాద్ స్కీమ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి,ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి


స్వామివారిని దర్శించున్న మంత్రి, ఎమ్మెల్యే, తదితరులు


అన్నదాన సత్రంలో భక్తులకు వడ్డిస్తున్న దృశ్యం

ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొరకు 23 కోట్ల రూపాయలతో ప్రసాద్ స్కీం భవనం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ఉన్న అన్నదాన సత్రంను నూతన భవనంలోకి మార్చడం జరిగిందని ప్రతి ఒక్క భక్తుడు ప్రసాద్ స్కీమ్ భవనంలో ఏర్పాటు చేసిన అన్నదాన సత్రం నందు భక్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నూతన ప్రసాద్ స్కీం భవనంలో అన్ని వసతులు కూడుకున్నసౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. నూతనముగా నిర్మించిన ప్రసాద్ స్కీం భవనము లోని అన్నదాన సత్రం బ్లాక్ లోకి గురువారం నాడు మార్పు చేసి అక్కడే భక్తులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,మాజీ జెడ్పీ చైర్పర్సన్ సరితతిరుపతయ్య, దేవాలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి,ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ధర్మకర్తలు శ్రీమతి నాగ శిరోమణి, చంద్రశేఖర్ రెడ్డి, కే.జయ రాముడు, జగన్ మోహన్ నాయుడు, జగదీశ్వర్ గౌడ్, ఏ. వెంకటేశ్వర్లు, గోపాల్, సురేంద్ర స్వామి, సరస్వతి, జి.వెంకటేశ్వర్లు, జి.పులేందర్,ఎక్స్ అఫిషియో సభ్యులు ఉప ప్రధాన అర్చకులు డి.ఆనంద్ శర్మ, ఆలయ మాజీ చైర్మెన్లు, అలంపూర్ పట్టణ ప్రముఖులు, పెద్దలు వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాదేపల్లి హైస్కూల్‌కు సీఎం,గవర్నర్‌లను ఆహ్వానిద్దాం..

◆ శతాబ్ది ఉత్సవాలు అద్భుతంగా నిర్వహిద్దాం..

◆ నవంబర్ 28న మ్యూజికల్ నైట్ ◆ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, జూలై31,ప్రభాతవార్త:** బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవాయి లను ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల కమిటీ తో ఆయన సమీక్ష జరిపారు. సమీక్షలో నవంబర్ 27,28,29 తేదీల్లో నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలను అట్టహాసంగా జరుపుకుందామన్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి గవర్నర్లను ఆహ్వానిద్దామని అందుకు ఆగస్టు రెండో వారంలో వారిని కలుసుకుందామన్నారు. అదేవిధంగా నవంబర్ 28నమ్యూజికల్ నైట్ పెద్ద ఎత్తున నిర్వహిద్దామన్నారు ఉత్సవాలు నియోజకవర్గ చరిత్రలో నిలిచేట్లుగా జరుపుకుందామని వివరించారు. ఈ సందర్భంగా హైస్కూల్‌కు కావలసిన మౌలిక సదుపాయాలపై ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ఆయనకు వివరించారు. 1000 మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో ఉన్నందున టాయిలెట్ కాంప్లెక్స్ బాలురు


ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం అందజేస్తున్న సభ్యులు

బాలికలకు వేరువేరుగా నిర్మించాల్సిన అవసరం ఉందని అదే విధంగా డైనింగ్‌హాల్, హైమాస్ట్ లైట్లు 8అదనపు గదుల నిర్మాణం చేపట్టాలనికోరారు. స్పందించిన ఎమ్మెల్యే అత్యవసరంగా టాయిలెట్ కాంప్లెక్స్ డైనింగ్ హాల్ నిర్మాణాల కోసం నిధుల కేటాయింపు కృషి చేస్తానని వెల్లడించారు. మిగిలిన వసతులకు సంబంధించి ముఖ్యమంత్రితో మంజూరు చేయించుకుందామని హామీ ఇచ్చారు. ఉత్సవకమిటీ అధ్యక్షుడు రవిశంకర్ ఎంఈఓ మంజులా దేవి, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ, సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, వెంకటేష్ టైటాస్, సత్యం, కంచుకోట ఆనంద్, శ్రీను సంతోష్ చారీలు ఉన్నారు.

## సుప్రీం తీర్పు.. బిఆర్ఎస్ నేతలకు చెంపపెట్టు

◆ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం ◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



**దేవరకద్ర,జూలై31ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతల మాటలు దయ్యాలు, వేదాలు వల్లించినట్లు ఉంది. సుప్రీం తీర్పు బీఆర్ఎస్ నేతలకు చెంపపెట్టు అని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలఅనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై మూడు నెలలలో స్పీకర్‌నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఫిరాయింపులపై హరీష్‌రావు, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఉపఎన్నికలు వస్తాయని బిఆర్ఎస్ నాయకులు సంకలు గుద్దుకున్నారు. పార్లమెంట్‌లో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకురావాలని సుప్రీంకోర్టు సూచించడాన్ని స్వాగతిస్తున్నాము. చట్టాలపై, కోట్లపై,కాంగ్రెస్ పార్టీకి గౌరవం ఉంది. ఆనాడు బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో 88మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే సిగ్గు లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులకు పాల్పడి, మంత్రి పదవులు ఇచ్చిన నీచ చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అన్నారు. అనర్హత పిటిషన్ స్పీకర్ పరిధిలోని అంశం. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది అని జిఎంఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పదిరోజుల నుంచే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని రెచ్చగొట్టింది మీరే కదా... హరీష్ రావు? కేటీఆర్?. కొత్త ప్రభుత్వం వచ్చి పది రోజులు కాకముందే కూలిపో తుందని హెచ్చరించిన మీ అహంకారం నచ్చక, ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని పలువురు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచిండ్రు. అధికారం చేతిలో ఉందని అహంకారంతో ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయాల్లో విలువలను దిగజార్చిన ఘన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది అని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు.

## రేషన్ కార్డులు ఇవ్వడంతో పేదల కల నెరవేరింది

(మొదటి పేజీ తరువాయి)

పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్‌రెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ నరసింహారావు, అచ్చంపేట వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జక్కా చంద్రశేఖర్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లె లక్ష్మయ్య, మాజీ సర్పంచులు సీనియర్ న్యాయవాది కర్నెలక్ష్మీనారాయణ,మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి,రేషన్‌డీలర్ల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పాపిశెట్టి కుమార స్వామి,రెవెన్యూ అధికారులు,మండలంలోని రేషన్ డీలర్లు, ఎస్సీ సెల్ నేతలు పాతుకుల రామచంద్రయ్య, గుద్దటి బాలరాజు, గ్రామాల రేషన్‌డీలర్ల లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**డా. కొత్త చిన్న జంగి రెడ్డి లేకపోవడం పార్టీకి తీరని లోటు..**

**సమావేశంలో ఉద్వేగానికి గురైన ఎమ్మెల్యే వంశీ**

కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥ స్వర్గీయ డాక్టర్ కొత్త చిన్న జంగి రెడ్డి మన మధ్య లేకుండా పోవడం దురదృష్టకరమని, ఆయన పార్టీకి చేసిన సేవఎన లేనిదని ఆ లోటు ఎవరు తీర్చలేర ని మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ కొంత ఉద్వేగానికి గురయ్యారు. అతని తనయుడు కొత్త శ్రీకాంత్ రెడ్డిని సేవా భావంతో ముందు కెళ్లాలని సూచించడం జరిగిందని, కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు ఆరిఫ్‌తో మాట్లాడారు. మండల స్థాయిలో ధరల కమిటీ మేస్త్రీ లతో మాట్లాడి తక్కువ ఖర్చుతో నిర్మించేలా ధరలు నియంత్రణ చేయాలని ఎం.పి.డి. ఓను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయాన్నితనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ఆవరణ పరిశీలించి చెత్త చెదారంగమనించి వెంటనే క్లీన్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయం కాంపౌండ్‌వాల్ నిర్మాణం చేయాలని, వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. మండల ప్రాథమిక దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపి.నమోదు గురించి వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాసరెడ్డి,తహశీల్దార్‌పులి రాజు,ఎంపిడిఓ గీతాంజలి ఉన్నారు.

## మోతీ ఘనపూర్‌లో ఆగిన వరి నాట్లు

మొదటి పేజీ తరువాయి భాగం..

కష్టాలను ఏకరువు పెట్టారు. ఎమ్మెల్యే స్పందించి జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చిన, నేటి వరకు అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో వానాకాలం పంటల సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోయారు. గత 15 రోజులుగా తమ పంట పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వరినాట్లు నాటేందుకు వీలు లేకుండా పోయిందని మోతిఘనపూర్ గ్రామానికి చెందిన పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ ని అడిగితే మీరు డీడీలు తీసి సంవత్సరం మాత్రమే అయిందని, అంతకుముందు ట్రాన్స్ఫార్మర్‌కొరకు డీడీలు తీసిన వారు ఉన్నారని, వాటి తర్వాత విడతల వారీగా ట్రాన్స్ఫార్మర్లు బిగిస్తామని తెలిపినట్లు రైతులు వివరించారు. అయితే అది ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదు కానీ, వరి పంటను వర్షాలతో పండించలేమని విద్యుత్ సరఫరా లేకపోతే ఈసారి వరినాట్లు ఎలా వేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించాలని ఎమ్మెల్యే ఆదేశాలను కూడా బేఖాతరు చేయడం తగదని వారు కోరుతున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరారు.

## శ్రీశైలానికి భారీ వరద

మొదటి పేజీ తరువాయి భాగం..

కొనసాగుతున్నది. ఉమ్మడి పాలమూరులోని జూరా లకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి.18 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నది. జలాశయానికి 2,01,000క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.207టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్‌హౌస్‌కు25,205క్యూసెక్కులు,స్పిల్‌వే ద్వారా 1,79,316 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు-2కు750క్యూసెక్కులు,కోయిల్ సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750,ఎడ మ కాలువకు 1250క్యూసెక్కులు,కుడి కాలువకు 650క్యూసెక్కులు, సమాంతర కాలువకు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 2,08,329క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రక్రియఅని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాలకు కలిపి 3500 రేషన్ కార్డులుమంజూరు చేయడంజరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లాసివిల్ సప్లై అధికారి కాశీవిశ్వనాథ్, తాహసిల్దార్లు పాండు,లక్ష్మి, మల్లికార్జున్,సింగిల్ విండో చైర్మన్ రఘు, మాజీఎంపీపీ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థని బలోపేతం చేస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

స్థలం ఉండగా,ప్రస్తుతానికి బీసీ కాలనీ ప్రాంగణాన్ని కొంతమంది కబ్జాదారులు తవ్వి పునాదులని వేశారనీ ఫిర్యాదు చేశారు. ఆ ఆ స్థలం పాఠశాలకు దక్కేలా చొరవచేసి, పాఠశాల చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాల్సిందిగా డీ.టీ.ఎఫ్ నాయకులు కోరారు. అంతేకాకుండా జగ్జీవన్ రామ్ నగర్ లో ఖాళీగా ప్రభుత్వ స్థలంలోనే పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని కూడా సంఘం నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధసంఘాల నాయకులు మక్తల్ మండల విద్యాధికారి అనిల్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సూర్యచంద్ర హేమలత కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**అయిజ జూలై 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బింగి దొడ్డి గ్రామ సమీపంలోపేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి ఏడుగురిని అరెస్టు చేసిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి 7 గురు వ్యక్తుల తో పాటు ఏడు సెల్ ఫోన్లు 12 వేల 200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.